విషయము నెం. 265 :

రి.క.నెం.1414/92-జి4.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ ప్రణాళికా విభాగం సర్వే నెం.143 మరియు 144 - చినగదిల గ్రామములోని స్థలములోని లేఔట్‌ను క్రమ బద్ధీకరణ చేయుట గూర్చి.

—

ఎజెండా నోటు :

సెక్షన్ ఆఫీసరు, చినగాదిల గ్రామ పంచాయితీ వారు 1975వ సంవత్సరములో పంచాయితీచే ఆమోదించిన లేఔట్ ప్లానును పంపించుతూ సర్వే నెం.143 మరియు 144లో విస్తీర్ణము ఎ.1-97 గల భూమిలో గ్రామ పంచాయితీ చే యింతకు ముందు లేఔట్లు ఆమోదించిన దానిని క్రమబద్ధీకరణ చేయవలసినదిగా ప్రార్థించి యుండెను. మరియు ఈ లేఔట్‌లోని బిల్డింగు ప్లానులను నగరాభివృద్ధి సంస్థ క్రమ బద్ధీకరణ లేనందున ఆమోదమును తిరస్కరించుచున్నదనియు, ఈ లేఔట్‌లో కొన్ని కట్టడ నిర్మాణములు కూడా జరిగినవనియు తెలిపి యుండెను. యిదికాక యీ కాల మధ్య ముగ్గురు వ్యక్తులు కట్టడ నిర్మాణము ఆమోదము కొరకు ధరఖాస్తులు పెట్టుచూ పై లేఔట్‌ను క్రమబద్ధీకరణ చేయుచూ కట్టడ ప్లానును ఆమోదించవలసినదిగా విన్నవించడమైనది.

పై ప్లానులకు కూలంకుషముగా పరిశీలించి కనుగొనునదేమనగా ఈ స్థలము రివిన్యూ ఎస్.జి.జి.ఓ.లు విశాలాక్షినగర్ కి సమీపమున మరియు 60 అడుగుల రహదారికి కలుపుతూ యున్నది. మరియు ఈ లేఔట్‌లో యిప్పటికే గృహములతో అభివృద్ధి చెందినది. కావున యిప్పుడు ఈ లేఔట్‌ను ఈ క్రింది వివరముల ప్రకారము క్రమబద్ధీకరణ చేయుటకు ప్రతిపాదించబడినది.

| క్రమ సంఖ్య | వివరములు | స్థల విస్తీర్ణము ఎ. సెం. | శాతం |
|---|---|---|---|
| 1. | ప్లాట్ల విస్తీర్ణం | 1-60 | 81-21 |
| 2. | రహదార్ల విస్తీర్ణం | 0-37 | 18-79 |
| 3. | ఖాళీ స్థలం | — | — |
| | మొత్తం | 1-97 | 100-00 |

పై విషయమును విశాఖ నగరాభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశము ముందుంచుతూ పంచాయితీచే యింతకు ముందు ఆమోదమును పొందిన లేఔట్‌ను కొన్ని మార్పులు చేయుగా యీ క్రింది షరతులు పై క్రమ బద్ధీకరణ చేయవలసినదిగా కోరడమైనది.

1. 10 శాతం ఖాళీ స్థల ఛార్జీలు నగరాభివృద్ధి సంస్థకు చెల్లించవలయును.
2. అభివృద్ధి ఛార్జీలు తప్పనిసరిగా చెల్లించవలెను.
3. రహదారి మరియు మురుగు కాలువలు, అభివృద్ధి పనులు నగరాభివృద్ధి సంస్థ నిర్ణయం మేరకు ఛార్జీలు చెల్లించవలెను.

SUBJECT NO.265 APPROVED.

P. Sn———l